News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :260 | ఖమ్మం | సోమవారం, నవంబర్ 4, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకునే పరిస్థితి కూడా అప్పుడు లేదు



తెలంగాణ సాధించుకున్న దాంట్లో అందరి పాత్ర ఉందని.. ఏ ఒక్కరు పోరాడితేనో రాష్ట్ర రాలేదని ఎమ్మెల్సీ కోదండ రామ్ అన్నారు. పదేళ్ల పాలనలో పరాయి వాళ్ళం అయిపోయామని హుజురాబాద్‌లో పౌర సమాజంతో మాటా ముచ్చట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

వివరాలు 2లో..

## యూపీ సీఎం యోగిని చంపేస్తాం.. ముంబై పోలీసులకు బెదిరింపు కాల్



- పది రోజుల్లోగా సీఎం పదవికి రాజీనామా చేయాలని వార్నింగ్
- లేదంటే బాబా సిద్దిఖీ తరహాలోనే ప్రాణాలు కోల్పోతాడన్న ఆగంతకుడు
- ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ కాల్

వివరాలు 2లో..



# కేటీఆర్ వస్తే చీపుర్లు, చెప్పులతో తరిమికొట్టండి

### ఆయనది పాదయాత్రనా? లేక పదవుల యాత్రనా?

- కేసీఆర్ ఎక్స్‌పెయిరీ డేట్ దగ్గర పడింది
- గులాబీ పార్టీలో కుటుంబ పంచాయితీ
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌ని ఓవైసీ బెదిరిస్తున్నరు
- రైతులను రేవంత్ సర్కార్ నిండా ముంచింది
- కులగణన పకడ్బందీగా నిర్వహించాలి
- ఎంపీ ధర్మపురి అర్వింద్

వివరాలు 2లో..

## కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఉందన్న కారణంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించడంలేదని అన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని అర్వింద్ డిమాండ్ చేశారు. గత ఎన్నికల ప్రచారంలో హామీలపై ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కూడా మాట్లాడారని, అధికారంలో ఉండగా ఏంచేశారని పాదయాత్రలు అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇక, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు కాంగ్రెస్ ను బెదిరించేలా ఉన్నాయని అన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్

### ప్రభుత్వం కీలక నిర్ణయం

### నేడు ఉత్తర్వుల జారీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో

వివరాలు 2లో..

## రికార్డ్ స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు వీకెండ్‌లో 513 మంది..

దీపావళి పండుగ, వీకెండ్ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రండ్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నవంబర్ 1నుంచి 3 వరకు డ్రంక్ ఎండ్ డ్రైవ్ లో 513 వాహనదారులు పట్టుపడ్డారు.



వివరాలు 2లో..

## త్వరలో నూతన విద్యుత్ విధానం

మే నాటికి యాదాద్రి ప్లాంటులో 4 వేల మెగావాట్ల ఉత్పత్తి

ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం (వైటీపీఎస్) ద్వారా 2025 మే నాటికి 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఆదివారం రామగుండం నుంచి వైటీపీఎస్‌కు బొగ్గును తరలించే గూడ్సురైలును నల్గొండ జిల్లా దామరచర్ల వద్ద మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి భట్టి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వైటీపీఎస్ యూనిట్–1లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను సింక్రనైజేషన్ చేస్తూ స్విచ్ ఆన్ చేశారు. విద్యుత్కేంద్రం పురోగతి పనులపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. అనంతరం మంత్రులతో కలిసి ఉప ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడారు. దామరచర్ల మండలంలోని వైటీపీఎస్‌లో మిగతా 4 యూనిట్లతో కలిపి 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దకాలమైనా గత ప్రభుత్వం నూతన విద్యుత్ విధానాన్ని తీసుకురాలేదని, తమ ప్రభుత్వం త్వరలోనే ఆ విధానాన్ని తీసుకువస్తుందని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలోని


వివరాలు 2లో..

## నేడు తెలంగాణ టెట్ నోటిఫికేషన్

### జనవరిలో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ సోమవారం జారీ కానుంది. పాఠశాల విద్యాశాఖ అందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో పేర్కొంది. ఈ సంవత్సరం మే 20వ తేదీ నుంచి జూన్ 2 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో టెట్‌కు నవంబరులో నోటిఫికేషన్ జారీ చేసి జనవరిలో పరీక్షలు జరుపుతామని

వివరాలు 2లో..



## రేషన్ కార్డు ఉన్నవారికి త్వరలోనే సన్న బియ్యం

తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి తర్వాత తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈసారి వరి ధాన్యం 150లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందని ఆయన అన్నారు. ప్రోత్సహకంగా సన్న వరి ధాన్యం పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు ఆయన. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రోడ్డు &భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అంత మెజార్టీ ఇచ్చినందుకు

వివరాలు 2లో..



## టవర్లకు మళ్లీ ఊపిరి

- అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏఐఎస్‌ల అపార్ట్‌మెంట్లకు రూ. 524.70 కోట్లు!
- పెండింగ్ పనులకు త్వరలోనే టెండర్లు
- తొమ్మిది నెలల్లో సిద్ధం చేయాలని లక్ష్యం



రాజధాని అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు(ఏఐఎస్)ల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనుల పూర్తికి రూ.524.70 కోట్లతో సీఆర్‌డీఏ అంచనాలు సిద్ధం చేసింది. ఇందుకోసం కొత్తగా టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ నుంచి అనుమతి పొందింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో, సీడ్ యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్, ఆపైన 12 అంతస్తులతో (ఎస్‌ం12) 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432 అపార్ట్‌మెంట్ యూనిట్‌లు(ఫ్లాట్‌లు) సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటి నుంచి తొమ్మిది నెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టవర్లపై ఇప్పటి వరకు సీఆర్‌డీఏ రూ.444.05 కోట్లు వెచ్చించింది.

వివరాలు 2లో..

# కేటీఆర్ వస్తే చీపుర్లు, చెప్పులతో తరిమి కొట్టండి

( మొదటి పేజీ తరువాయి )

ఆయనది పాదయాత్రనా? లేక పదవుల యాత్రనా స్పష్టంచేయాలన్నారు. కేసీఆర్ ఎక్స్‌పెయిరీ డేట్ దగ్గర పడిందని దాంతో హరీశ్ రావుపాదయాత్రకు ప్లాన్ చేస్తున్నారని చెప్పారు. ఈవిషయం తెలుసుకున్న కేటీఆర్ ఆయన కంటే ముందే తన పాదయాత్రను డిక్లేర్ చేశారని తెలిపారు. ఇదంతా కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ లో నాయకత్వం కోసం జరుగుతున్న ఫ్యామిలీ పంచాయితీ అని అన్నారు. ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్ లాంటిదని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ని ఓవైసీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో అర్వింద్ మీడియాతో మాట్లాడుతూ 'పదేండ్లపాటు విచ్చలవిడిగా పాలన సాగించి ఇప్పుడు పాదయాత్ర చేసి ఏం చేస్తరు? డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని కట్టారు, ఎంత మంది దళితులకు, గిరిజనులకు మూడెకరాల భూమి ఇచ్చారో చూపిస్తారా? కంపెనీల వద్ద కమీషన్లు దండుకున్నరు. కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ప్రాజెక్టులు లేకున్నా పైపుల కోసం పేమెంట్లు చేశారు. పదేండ్లు అధికారంలో ఉండి కళ్లు నెత్తికెక్కి, కాళ్లు గాల్లో వేలాడుతున్నాయని ఇకనైనా తీరు మార్చుకుని భూమిమీదకు రావాలని ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్తే కేటీఆర్ దాన్ని పాదయాత్ర అని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు' అని సెటైర్‌వేశారు.

## ఎంఐఎం దేశానికి పట్టిన క్యాన్సర్ లాంటిది

ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్ లాంటిదని అన్నారు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్.వక్ఫ్ బోర్డ్ చట్టం దుర్మార్గపు చట్టమని విమర్శించారు. పార్లమెంటు చట్టాలను ఉల్లంగిస్తే ఎంఐఎంపై కఠిన చర్యలకు సిద్ధమని అన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్.. దేవుళ్ళ మీద ఒట్టేసి రైతులను నట్టేటా ముంచారని ధ్వజమెత్తారు అర్వింద్. హిందూదేవుళ్ళ మీద ఒట్టేసిన రేవంత్.. ముస్లిం దేవుళ్ళ మీద ఎందుకు ఒట్టేయ్యలేదని ప్రశ్నించారు. 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్ హామీ ఏమైంది? ఆరు గ్యారెంటీలు కూడా అమలు చేయలేదని.. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ కు ఓటమి తప్పదన్నారు. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన గాడి తప్పిందన్నారు అర్వింద్. బీఆర్ఎస్ గాల్లో లెక్కలేసి పాలన చేసిందని..

కాంగ్రెస్ అదే దారిలో నడుస్తుందని విమర్శించారు అర్వింద్. కేటీఆర్ పాదయాత్ర హాస్యాస్పదమన్నారు కేటీఆర్ పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో తరిమి కొట్టాలన్నారు. కేటీఆర్ ది పాదయాత్రనా? లేక పదవుల యాత్రానా? స్పష్టం చేయాలన్నారు. బీఆర్ ఎస్ చేసిన అఘాయిత్యాలు ప్రజలు మరవలేదని చెప్పారు.

# వైయస్ఆర్‌సీపీ కి కార్యకర్తలే బలం

'అధికారం లేకపోయినా వై యస్ ఆర్‌సీపీ జెండా మోసిన కార్యకర్తలు ద ర్జాగా బతుకుతుంటే.. జనసేన జెండా మోసిన కార్య కర్తలు మానసిక క్షోభను అనుభవిస్తున్నా రు. కొడుతున్నారు. కాళ్లు పట్టిస్తున్నారు. నువ్వేం చేస్తున్నావ్ పవన్' అంటూ మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నలు సంధించారు. ఇవాళ వైయస్ఆర్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా దేవినేని అవినాష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పేర్ని నాని పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ..చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చారు.

కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారు

ఈరోజు వేధించే వాళ్ళకి 10 రేట్లు మేము తిరిగి ఇస్తాం

నాలుగేళ్లకంటే ముందే...వాళ్ళకి చూపిస్తాం

అధికార మదంతో కూటమి నాయకులు రెచ్చిపోతున్నారు

ఎంత కొట్టినా, తిట్టినా వైయస్ఆర్‌సీపీ జెండా మోయకుండా ఎవ్వరు ఆపలేరు

అది మా పార్టీ కార్యకర్తల చిత్తశుద్ధి

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే..అరెస్టులు చేస్తున్నారు

వైయస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలు భయపడదిలేదు

టీడీపీ సోషల్ మీడియాలా డబ్బులకు పని చేసేవాళ్ళు కాదు

వైయస్ జగన్ తల్లి, చెల్లెలి గురించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారు

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మీరు తల్లికి, చెల్లికి ఆస్తులు రాసిచ్చారా

చంద్రబాబుకి ఎంత మంది చెల్లెలు ఉన్నారో ఎవరికైనా తెలుసా

తన చెల్లెళ్లకు చంద్రబాబు ఎంత ఆస్తి రాసిచ్చారు

వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చూసి ఎవరు ప్రేమించరు

వైయస్ జగన్‌ని ఓ హీరోగా, ఆదర్శ రాజకీయ నాయకుడిగా ప్రేమిస్తారు

సీట్లు చూసుకుని నోరు లేచేది పవన్ కళ్యాణ్ బ్యాచ్

మాకు ఎన్ని సీట్లు, ఉన్నా లేకపోయినా మేం పోరాడుతాం

మాకు అధికారం ఉన్నా, లేకపోయినా నోరు లేస్తుంది

వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు నోరు లేపితే తాట తీస్తాడంట

నిన్ను నమ్ముకుని నీ జెండాలు మోసిన జనసేన కార్యకర్తల్ని కొడుతుంటే నువ్వేం చేశావ్ పవన్

జనసేన కార్యకర్తల్ని టీడీపీ వాళ్ళు కొడుతుంటే..ఏం చేశావ్?

అధికారం లేకపోయినా వైయస్ఆర్‌సీపీ జెండా మోసిన కార్యకర్తలు దమ్ముగా బతుకుతున్నారు

పవన్ జెండా మోసిన..వాళ్ళు మాత్రం మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారు

కొడుతున్నారు..కాళ్ళు పట్టిస్తున్నారు..ఎం చేస్తున్నావ్

పవన్ కళ్యాణ్ మా సంగతి తర్వాత. నిన్ను నమ్మినోళ్ళ సంగతి ముందు చూస్కో

మమ్మల్ని ఎంత వేధించినా ..మేము తగ్గేదే లేదు..నీకు చేతనైంది చేస్కో

లోకేష్‌కి అమెరికా వెళ్లినా వైఎస్సార్‌సీపీనే గుర్తొస్తుంది

ఎన్ని కేసులు పెట్టినా.. వైయస్ఆర్‌సీపీ జెండాని వదిలి పెట్టరు

కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎవరూ భయపడొద్దు.. ప్రతి కార్యకర్తకి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అండగా ఉంటారని దేవినేని అవినాష్ అన్నారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో టీడీపీ, ఎల్లో మీడియా దుష్ప్రచారం వలన ఓడిపోయాం.

నాలుగు నెలలకే ప్రజలు ఎందుకు కూటమిని గెలిపించామా అని బాధ పడుతున్నారు. చంద్రబాబు ప్రజలకు అబద్దాలు చెప్పి గెలిచారు. వైఎస్ జగన్ నాయకత్వంలో ప్రజలకోసం పోరాడుదాం. ఎన్ని కేసులు పెట్టిన ఎవ్వరు భయపడొద్దు. ప్రతి కార్యకర్తకరు వైఎస్ అండగా ఉంటారని హామీ ఇచ్చారు.

అధికారం లేకపోయినా వైఎస్ జగన్ ఆదర్శంగా పార్టీని నడుపుతున్నారు

పార్టీని మరింత బలోపేతం చేసేలా జగన్ పనిచేస్తున్నారు

ప్రజల్లో నిరంతరం ఉండేలా పార్టీ ఇకమీదట కూడా పనిచేస్తుంది

పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేస్తాం

రాష్ట్రంలో జమిలి ఎన్నికలు రాబోతున్నాయి

రెండేళ్లకే ఎన్నికల వాతావరణం వస్తుంది

కచ్చితంగా అధికారంలోకి వచ్చేలా అందరం కలిసి పనిచేస్తాం

వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేద్దాం

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్

- మొదటి పేజి తరువాయి

ఆదివారం రాత్రి సమావేశమయ్యారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా.. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం అభిప్రాయపడ్డారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారమే (ఈ నెల 4) జారీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం సమీక్షించింది. ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.

**బహిరంగ విచారణ కార్యక్రమాల వాయిదా**

వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. బీసీ సామాజిక ఆర్థిక కుల సర్వే కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ నియమించాలని నిర్ణయించిన నేపథ్యంలో విచారణ వాయిదా పడింది. ఇప్పటికే బీసీ కమిషన్‌కు కుల సర్వే చేసేందుకు ప్రత్యేక కమిషన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా.. బీసీ కులగణన సర్వే బాధ్యత కూడా కమిషన్ తీసుకొంది. కాగా.. పూర్వ ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్‌లో బహిరంగ విచారణను పూర్తి చేసింది. మిగతా జిల్లాల్లో బహిరంగ విచారణ కార్యక్రమం జరగాల్సి ఉంది. ప్రత్యేక కమిషన్‌ను వేస్తున్న నేపథ్యంలో బీసీ కమిషన్ సోమవారం సమావేశం కానుంది. సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుపై నిర్వహించాల్సిన తదుపరి బహిరంగ విచారణ షెడ్యూలు ఖరారు చేయనుంది.

# టవర్లకు మళ్లీ ఊపిరి

- మొదటి పేజి తరువాయి

**వైకాపా నిర్వాకం... రూ.268 కోట్ల అదనపు వ్యయం**

వైకాపా ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదేళ్ల విరామం తర్వాత ఇప్పుడు వాటిని మళ్లీ చేపట్టి, పూర్తి చేయాలంటే అంచనా వ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికే 18 టవర్ల సివిల్ స్ట్రక్చర్ల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-19 మధ్య వాటి నిర్మాణానికి సీఆర్‌డీఏ రూ.395.65 కోట్లు వెచ్చించింది. ప్రధానంగా పోడియం, క్లబ్‌హౌస్, వాటర్ సంప్ వంటి నిర్మాణాలు, ఫ్లోర్‌లు, ఫాల్ సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వంటి పనులు, రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థలు, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, చిల్లర్ యూనిట్‌ల ఏర్పాటు వంటి పనులు మిగిలాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ పనుల కోసం రూ.80.38 కోట్లు వెచ్చించినట్లుగా చూపించారు. ఈ ప్రాజెక్టుకు రుణం ఇచ్చిన హడ్కోకు పనులు జరుగుతున్నట్లుగా చూపించేందుకు... తూతూమంత్రంగా కొన్ని పనులు చేయించింది. కానీ ఒక్క టవరూ అందుబాటులోకి రాలేదు. మొత్తం పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70 కోట్లు ఖర్చవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. అంటే ఇప్పటికే ఖర్చు చేసి రూ.444.05 కోట్లు కలిపితే... రూ.968.75 కోట్లు అవుతుంది. వైకాపా ప్రభుత్వం పనులు నిలిపివేయడం వల్ల 18 టవర్ల నిర్మాణానికే అదనంగా సుమారు రూ.268 కోట్లు వెచ్చించాల్సి వస్తోంది.

**ప్రాజెక్టు వివరాలు..**

టవర్లు: 18 (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 12, ఏఐఎస్ అధికారులకు 6)

ఫ్లాట్‌లు: 432 (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 288, ఏఐఎస్ అధికారులకు 144)

నిర్మిత ప్రాంతం: 21.69 లక్షల చ.అడుగులు(15.65 ఎకరాలు)

# త్వరలో నూతన విద్యుత్ విధానం

- మొదటి పేజి తరువాయి

మేధావులు, విద్యుత్తు నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ప్రత్యేకంగా శాసనసభ సమావేశాలు ఏర్పాటుచేసి అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో సంప్రదాయ, సంప్రదాయేతర విద్యుత్తును పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు.

**పెద్దఎత్తున హరిత ఇంధన ఉత్పత్తి..**

ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హరిత ఇంధనాన్ని (గ్రీన్‌ఎనర్జీ) పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 20 వేల మెగావాట్ల గ్రీన్‌ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి వస్తున్న బహుళజాతి కంపెనీలు తప్పనిసరిగా కొంత శాతం గ్రీన్‌ఎనర్జీని వినియోగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు వారికి విద్యుత్తు ఇబ్బందులు కలగకుండా.. వారి అవసరాలకు అనుగుణంగా గ్రీన్‌ఎనర్జీని ఉత్పత్తి చేసి ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 2028-29 నాటికి 22,288 మెగావాట్లు, 2034-35 నాటికి 31,809 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉంటుందని అంచనా వేసి ఉత్పాదన పెంచడానికి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుని ముందుకెళ్తుందని వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యవసాయం, గృహావసరాలు వంటివాటికి నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని, భవిష్యత్తులో ఈ రంగాలకు విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్తు రంగంలో దేశంలోనే తెలంగాణను తలమానికంగా నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వైటీపీఎస్ ఛైర్మన్ సందీప్‌కుమార్ సుల్తానియా, డైరెక్టర్లు సచ్చిదానంద, అజయ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, సీఈ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూపీ సీఎం యోగిని చంపేస్తాం..

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ముంబై పోలీసులకు ఫోన్ చేశాడు. పది రోజుల్లోగా యోగి తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించాడు. లేదంటే బాబా సిద్దిఖీ లాగా యోగి ఆదిత్యనాథ్ కూడా చనిపోతాడని బెదిరించాడు. ఈమేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు శనివారం సాయంత్రం ఓ వ్యక్తి ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సదరు ఫోన్ కాల్ ఎవరు చేశారు.. ఎక్కడి నుంచి చేశారనే వివరాలు ఆరా తీస్తున్నారు. బెదిరింపులకు పాల్పడ్డ ఆగంతకుడిని పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు.

మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ (అజిత్ వర్గం) నేత బాబా సిద్దిఖీ గత నెలలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బాంద్రాలో కుమారుడు, ఎమ్మెల్యే జీశాన్ సిద్దిఖీ ఆఫీసు ముందు బాబా సిద్దిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలతో కుప్పకూలిన సిద్దిఖీ.. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయారు. ఈ హత్యకు పదిహేను రోజుల ముందు సిద్దిఖీకి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. కాగా, సల్మాన్ ఖాన్ కు ఆత్మీయుడు కావడం వల్లే బాబా సిద్దిఖీని హత్య చేశామంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది. సల్మాన్ ఖాన్ ను కూడా తుదముట్టిస్తామని బెదిరించింది. బాబా సిద్దిఖీ కుమారుడు జీశాన్ సిద్దిఖీకి కూడా బెదిరింపులు వచ్చాయి. తాజాగా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ ఫోన్ కాల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

# కేంద్ర సహాయమంత్రి సురేశ్ గోపీపై కేసు నమోదు

కేంద్ర సహాయమంత్రి, మలయాళ సూపర్ స్టార్ సురేశ్ గోపీపై కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ తో పాటు, త్రిస్సూర్ పురం సంబరాలకు హాజరయ్యేందుకు వెళుతూ అంబులెన్స్ ను దుర్వినియోగం చేశారన్న అభియోగాలపై ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న త్రిస్సూర్ పురంలోని స్వరాజ్ మైదానానికి ఆయన అంబులెన్స్ లో వచ్చారు. ఈ క్రమంలో ఆయన వన్ వే రోడ్డులో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వచ్చినట్టు ఆరోపణలు వచ్చాయి. అది కూడా రోగులను తరలించే అంబులెన్స్ లో రావడం వివాదాస్పదమైంది. అయితే, తాను అనారోగ్య కారణాల వల్లే ఇలా అంబులెన్స్ లో రావాల్సి వచ్చిందని సురేశ్ గోపీ అప్పట్లో వివరణ ఇచ్చారు. కాలు నొప్పితో జనాల్లో నడవలేనని, ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేని కొందరు యువజనులు తనకు అంబులెన్స్ ను సమకూర్చారని ఆయన వివరణ ఇచ్చారు. కాగా, ఓ కమ్యూనిస్ట్ నేత ఫిర్యాదు మేరకు సురేశ్ గోపీపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆయనపై ఐపీసీ 279, 34 సెక్షన్లు, మోటారు వాహనాల చట్టం కింద 179, 184, 188, 192 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. మలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ గా ప్రఖ్యాతిపొందిన సురేశ్ గోపీ రాజకీయాల్లోకి ప్రవేశించడమే కాదు, ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రివర్గంలోనూ చోటు సంపాదించారు. కేరళలో బీజేపీ తరపున లోక్ సభకు ఎన్నికైన తొలి ఎంపీగా సురేశ్ గోపీ చరిత్ర సృష్టించారు. ఆయనను కేంద్ర మంత్రివర్గంలో పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయంత్రిగా నియమించారు. ဝ

# రేషన్ కార్డు ఉన్నవారికి త్వరలోనే సన్న బియ్యం

- మొదటి పేజి తరువాయి

ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల రూపాయలు ఉచిత వైద్యం, రూ.18వేల కోట్లతో ఋణ మాఫీ, అన్ని సౌకర్యాలతో అధునాత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. భారతదేశంలోనే ఎంతో ప్రతిష్ఠముగా ఇంట్రెగ్రాటెడ్ స్కూల్ మంజూరు చేసాము. సర్వే నెంబర్ 57లో ఇంటిగ్రెటెడ్ స్కూల్ ను రూ.200కోట్లతో నిర్మించుకుంటున్నామని మంత్రి వివరించారు. ఈ స్కూల్ లో 4 నుంచి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామానికి వచ్చినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్నవారు కాంగ్రెస్ సభ్యులు కారు.. వీరంతా మా కుటుంబ సభ్యులని అన్నారు.

# రికార్డ్ స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు వీకెండ్‌లో 513 మంది..

- మొదటి పేజి తరువాయి

డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా.. వీకెండ్ కావడంతో రికార్డ్ స్థాయిలో మందు బాబులు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కారు. 425 టూ వీలర్స్, 24 త్రీ వీలర్స్, 60 ఫోర్ వీలర్స్, 4 హెవీ వాహనాల డ్రైవర్లు తాగి నడుపుతున్నట్లు గుర్తించారు.మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులైతే %దీమీ% సెక్షన్ 105 కింద కేసు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించే యోచనలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది.

# భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకునే పరిస్థితి కూడా అప్పుడు లేదు

- మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వం భార్యాభర్తలు గోప్యంగా మాట్లాడుకునే పరిస్థితి కూడా లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేసిందని కోదండ రామ్ ఆరోపించారు. పౌర సమాజంతో మాటా ముచ్చట ప్రోగ్రామ్ కు ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితేల ప్రణవ్ హాజరైనారు.పది సంవత్సరాల పాటు తెలంగాణ కోసం కొట్లాడినమనే విషయాన్నే మరచిపోయామని అన్నారు ఎమ్మెల్సీ కోదండ రామ్. కొట్లాడి అరాచక పాలనను అంతమొందించి, ప్రజా పాలన ప్రభుత్వాన్ని తెచుకున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వంతో సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. హక్కులకు నష్టం కలిగిస్తే ఎందుకు ఊరుకుంటాం.. పోరాటం చేస్తామన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైంద లేదా దీనిపై స్పష్టత రావాలని ఆయన చెప్పారు. వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు పోరాటం ఎందుకని కోదండరామ్ ఆందోళనకారులను ప్రశ్నించారు.

రూ.6 లక్షల కోట్లు అప్పు తెచ్చి రాష్ట్రంలో ఏమి చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో అప్పు అయింది.. కానీ, 50 వేల ఎకరాలకు కూడా నీరు పారలేదని ప్రొ. కోదండరామ్ అన్నారు. ఎక్కువ ధరతో కరెంట్ కొనుగోలుతో విద్యుత్ శాఖ కుదేలైపోయింది. మిషన్ భగీరథలో అప్పులు అయ్యాయని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాడిన జర్నలిస్టులకు ఇళ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. హుజురాబాద్ ని పీవీ జిల్లాగా ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు. తనకు ఉద్యమకారుడిగానే ఎమ్మెల్సీ పదవి వచ్చిందని.. వ్యక్తిగతంగా రాలేదని కోదండ రామ్ అన్నారు.

# నేడు తెలంగాణ టెట్ నోటిఫికేషన్

- మొదటి పేజి తరువాయి

గత ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సమయంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈక్రమంలో సోమవారం నోటిఫికేషన్ జారీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారులు కసరత్తు పూర్తిచేశారు. జనవరిలో ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. గత మే నెలలో నిర్వహించిన పరీక్షలను సుమారు 2.35 లక్షల మంది రాశారు. వారిలో 1.09 లక్షల మంది పాసయ్యారు. ఈసారి డీఎస్సీ కూడా పూర్తయినందున పరీక్ష రాసే వారి సంఖ్య స్వల్పంగా తగ్గవచ్చని భావిస్తున్నారు. ఆన్‌లైన్ పరీక్షలైనందున కనీసం వారం పది రోజులపాటు స్లాట్లు దొరకాల్సి ఉంటుంది. అందువల్ల సంక్రాంతి లోపా? ఆ తర్వాతా? అన్నది ఇప్పుడే చెప్పలేమని ఓ అధికారి వ్యాఖ్యానించారు. టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేలాది మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా...జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

## "డీ.ఎస్సి"లో కొలువులు సాధించిన ఉద్యోగుల కు ఘన సన్మానం నిర్వహించిన ఎమ్మెల్యే తెల్లం...!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 03,** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డిఎస్సి ఉద్యోగాలలో భాగంగా.... నూతనం గా కొలువులు సాధించిన విద్యావంతులు
సురేష్ బాబు, సాయిరాం కృష్ణ, వినోద్ కృష్ణ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఘన సత్కారం నిర్వహించి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.
ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు నక్కా ప్రసాద్, రజనీ టాప్ రాము యువజన నాయకులు యం.డి నవాబ్, మల్లెల లోకేష్, విజయ్, ప్రేమ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవ శాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన మృతదేహాలను సందర్శించిన ఎమ్మెల్యే పాయం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 03,** మణుగూరు లో గ్రేస్ మిషన్ స్కూల్ లో ఆదివారం తెల్లవారుజామున గ్రేస్ మిషన్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ ఉపేందర్, రత్నం, స్కూల్ గోడ పై ఉన్న జెండాను తొలగిస్తుండగా 11, కే వి సర్వీస్ వైర్ కు తగిలి విద్యుత్ షాపు తో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం గ్రేస్ మిషన్ స్కూల్ కి వెళ్లి మృతదేహాలను సందర్శించి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు తక్షణ మే ప్రమాదం పై పూర్తి దర్యాప్తు చేయాలని మణుగూరు సిఐ సతీష్ కుమార్ ని ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భవిష్యత్ లో అధికారం లోకి వచ్చేది బీఆర్ఎస్..

- పార్టీ ని క్షేత్ర స్థాయిలో ముందుకు తీసుకుపోదాం...
- కాంగ్రెస్ గ్యారంటీల పై పోరాడాలని కార్యకర్తలకు పిలుపు.
- భద్రాచలం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేగా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 03,** భద్రాచలం మండలం లో బి ఆర్ఎ స్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు.


ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా బారాస జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీల పై క్షేత్ర స్థాయిలో ప్రజల్ని జాగృత పరచాలని అన్ని రంగాల్లో. ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎటువంటి సందేహం లేకుండా భవిష్యత్తు లో అధికారం లోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ నేని అన్నారు.. భద్రాచలం మండలంలో ప్రతి వార్డులో బి ఆర్ ఎస్ కమిటీ వేసి క్షేత్ర స్థాయిలో పార్టీ నిర్మాణం చేయాలని భవిష్యత్తు బి ఆర్ ఎస్ దే కార్యకర్తలు. నాయకులు మరింతగా ప్రజలలో ముందుకు పోవాలని చెప్పారు..

ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానే రామకృష్ణ. కోటగిరి ప్రభోద్ కుమార్. ఆకోజు సునీల్ కుమార్. కోలా రాజు. ఉడతా రమేష్. రేపాక పూర్ణ చంద్రరావు. అంబటి కర్ర కృష్ణ . పడిసిరి శ్రీనివాసరావు. కొల్లం ప్రేమ్ కుమార్. బాసిబోయిన మోహన్ రావు. కావూరి సీతామహాలక్ష్మి . పూజల లక్ష్మి. కాపుల సూరిబాబు . అనీల్. ఏడుకొండలు.ప్రసాద్. రమేష్. యువరాజు. నరసింహులు .శివ. గణేష్ నాగరాజు . సలోమీ.రాణి.ప్రియాంక. ప్రదీప్ .తదితర యువజన విద్యార్థి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# మట్టితో సాంప్రదాయ కట్టడాలు.

- గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా,
- మంచి మన్నిక గలిగిన నిర్మాణాలను సహాయపడటం ప్రధాన లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 03,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రమ్మెడ్ ఎర్త్ ఫౌండేషన్ మరియు సి ఎస్ ఈ బి పద్ధతులతో మట్టి నిర్మాణాన్ని ప్రారంభించడం జరుగుతుంది. ఈ విధానం నేర్పించుటకు అవసరమైన మిషనరీ తెప్పించి, బెంగళూరుకు చెందిన శిక్ష కులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ ద్వారా సాంప్రదాయ మట్టి నిర్మాణల కు ఆధునిక సాంకేతిక ను జోడించి, పటి ష్టమైన, చక్కటి భవనాలు నిర్మించడం సాధ్యమవుతుంది. ఇట్టి కార్యక్రమానికి వచ్చే మంగళ బుధ వారాల లో రెండు రోజుల శిక్షణ భద్రాచలం లోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో బెంగళూరుకు చెందిన శిక్ష కుడిచే ట్రైనింగ్ ఇవ్వబడుతుంది. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి కొంత మందిని ఎంపిక చేసి సుమారు 50 మందికి ఇంజనీరింగ్ శాఖ, డి ఆర్ డి ఏ ( ఎన్ ఆర్ ఈ జీ ఎస్ / సెర్ప్ ) నుండి, ఐటిఐ, విద్యా శాఖ నుండి టీచర్లు, ఎం పీ డీ వో లు, ఎం పీ ఓ లు మరియు తాపీ మిత్రులకు ఈ విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.




## బస్టాండ్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య






**నవంబర్ 03 (సి కె న్యూస్)** చేగుంట : మెదక్ జిల్లాలో వరుసగా దారుణ హత్యలు పోలీసులకు సవాల్ గా మారాయి. తొమ్మిది రోజుల వ్యవధిలో రెండు హత్యలు ఒకే తరహా సంచలనం సృష్టిస్తున్నాయి
చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం స్థానిక పద్మనాభ స్వామి దేవాలయం వద్ద ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు గుర్తుతెలియని దుండగులు. ఉదయం మృతదేహాన్ని అకాడ వెళ్తున ప్రజలు గమనించిన పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అయితే గత 24వ తేదీన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇదే తరహాలో గుర్తుతెలియని వ్యక్తిని బండరాయితో కొట్టి హత్య చేసినారు, అనంతరం పెట్రోల్ పోసి దహనం చేశారు.. ఆ కేసులో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయనప్పటికీ ఆదివారం అదే తరహాలో మరో, గుర్తు తెలియని హత్య జరగడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు హత్యకు గురవుతున్నట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. పది రోజుల క్రితం జరిగిన హత్య కేసులో కూడా మృతుడు ఎవరు అనేది తెలియలేదు. ఆదివారం హత్యకు గురైన మృతుడు కూడా ఎవరు అనేది తెలియలేదు. ఒకే తరహాలో హత్యలు జరగడంపై స్థానికులు భయంకరంగా ఆందోళనకు గురవుతున్నారు, సంఘటన స్థలానికి మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, రామయంపేట సీ ఐ వెంకటరాజ గౌడ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ చేరుకొని విచారణ చేపట్టారు క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు హత్య చేసిన వ్యక్తి ఎక్కడెక్కడ తిరగడమే విషయాన్ని డాగ్ స్క్వాడ్ ఆధారంగా హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు అనంతరం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది రోజుల క్రితం జరిగిన హత్యకు సంబంధించిన వ్యక్తి కూడా ఎవరు అనేది తెలియలేదని సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఆధారాలు సేకరిస్తున్నామని, గతంలో జరిగిన హత్య ఈ హత్య ఒకరే చేసినట్టుగా అనుమానం ఉన్నట్టు ఆయన తెలిపారు,

## అవునూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న "ఎమ్మెల్యే తెల్లం"...!

- నూతన వధూవరులకు ఆశీర్వాదములు అందజేత...!!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 03,** భద్రాచలం పరిధిలోని వాస్తవ్యులు ఆత్మీయులు అవునూరి పుల్లారావు పద్మావతి దంపతుల కుమారుడు అవునూరి రాంప్రసాద్ లక్ష్మీ ప్రవళిక, వివాహము సందర్భంగా స్థానిక కేకే ఫంక్షన్ హాల్ నందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు"
ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు రత్నం రమాకాంత్, భీమ వరపు వెంకటరెడ్డి యం.డి నవాబ్ అరికెల తిరుపతి రావు, గాడి విజయ్, మంచి నేను భాను వెంకట్, రాజేష్, దుర్గ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రాజెక్టు అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి మృతి.

- సందర్శించి సంతాపం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బి. అయోధ్య



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 3,**
మణుగూరు మండలం విట్టల్ రావు నగర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరి మణుగూరు ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్నారు. నిన్న భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు.
విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్, ఏఐటియుసి మణుగూరు మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, పట్టణ కార్యవర్గ సభ్యులు మంద కోటి, రావుల రాములు తదితరులు హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చినారు.
ఈ సందర్భంగా బి అయోధ్య మాట్లాడుతూ.. గతంలో యూనియన్ లో యాక్టివ్ గా పని చేశారని చిన్నప్పుడు వాళ్ళ నాన్న తో పాటు విద్యార్థి ఉద్యమంలో కూడా వారు పనిచేశారు. చిన్న వయసులో వారు మరణించడం దురదృష్టకరమని, వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా మాదిగల సన్నాహక సదస్సుని జయప్రదం చేయండి

**మిర్యాలగూడ సీకే న్యూస్ నవంబర్03:** ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో సంద్ర నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అధ్యక్షతను జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ గారు పాల్గొని మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎందరో తమ ప్రాణ త్యాగాలు చేసి సామాజిక న్యాయం అయినా వర్గీకరణ అమలు చేసి మాదిగ మరియు 59 ఉపకులాలకు సమన్యాయం సాధించాలని జరిగిన పోరాట ఫలితం ఆగస్టు01 భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయాల్సిందిగా తీర్పునివ్వడం జరిగింది.ఈ తీర్పును స్వాగతిస్తున్నట్లు గౌరవ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు వెలువడిన నోటిఫికేషన్లలో గాని వెలువరించిన నోటిఫికేషన్ లో గాని ఎక్కడ కూడా వర్గీకరణను అమలు చేయకుండా మాదిగలకు మరియు ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని తక్షణమే వర్గీకరణను అమలు చేయాలని లేని పక్షంలో మాదిగల శత్రువుగా రేవంత్ రెడ్డి నిలిచిపోతారని ఆయన అభిప్రాయపడ్డారు,అలాగే రేపు నల్గొండ జిల్లా కేంద్రంలో



జెఎస్ఎమ్ ఫంక్షన్ హాల్లో ముఖ్యఅతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉమ్మడి జిల్లా సదస్సు జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ తరలిరావాలని ఉమ్మడి జిల్లా సన్నాహక సదస్సు ని విజయవంతం చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి మార్పు శ్రీనివాస్ మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా నాయకులు చింతా మధు మాదిగ, ఎం ఎస్ పి నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్ మాదిగ,గంధం సాల్మన్ మాదిగ,నూకపంగ మోహన్ మాదిగ,మడుపు సూరయ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలను ఘనంగా నిర్వహించండి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 03,** నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలను ప్రతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) రాష్ట్ర కార్యవర్గం ముద్రించిన గోడపత్రికల ను ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడారు. శాస్త్ర విద్య సాధనకై, సమసమాజ స్థాపన కొరకు, నూతన ప్రజాస్వామిక విప్లవంలో తమ వంతు భాగస్వామ్యం అవుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కై పోరాటాల నిర్వహిస్తున్నా క్రమంలో మతోన్మాదుల చేతిలో, రౌడిల, గుండల దాడిలో, రాజ్యహింస లో ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారు. విద్యార్థి ఉద్యమం కై తమ నిండు ప్రాణాలను త్యాగం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేశారు. నేడు విద్యారంగంలో కనీస మౌలిక మార్పులు జరిగాయి అంటే అది విద్యార్థి అమరుల త్యాగ ఫలితమే. అవకాశవాద, సంస్కరణ వాద విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులను ఐక్యం చేస్తూ కొనసాగుతున్న విప్లవ విద్యార్థి సంఘం పి డి ఎస్ యు అమరుల త్యాగాలను కీర్తిస్తూ రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు జిల్లాలోని ప్రతి విద్యాలయాల్లో విద్యార్థుల సంస్మరణ సభలు నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సాయి, పవన్, నవీన్,




సతోస్, గణేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంలో బీసీలకు 42% సీట్లు కేటాయించాలి...

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్

**పెబ్బేరు నవంబర్03 (సి కే న్యూస్)**కులగణన చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన ఆయా జిల్లాల్లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 8వ తేదీన బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులు అభిప్రాయ సేకరణ ఉంటుందని ఇందుకు సంబంధించి అభిప్రాయ సేకరణ ఉంటుందని బీసీ నాయకులు బీసీలకు కావలసిన వివిధ అంశాలపై విజ్ఞప్తులు అందించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆదివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనపర్తి జిల్లా ఇన్చార్జి రామన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 18 కొంత ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు.ఎన్నికల్లో బీసీల వాటా తేల్చకుండా బీసీ వర్గ ప్రజలకు అన్ని పార్టీలు అన్యాయం చేశాయన్నారు. రానున్న రోజుల్లో అఖిలపక్ష



సమావేశం నిర్వహించి తమ హక్కును సాధించుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలరాజు గౌడ్,బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తిరుపతయ్య గౌడ్,నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పరమేష్ నాయి,వడ్డెర సంఘం వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే రమేష్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గోనెల బాలస్వామి,వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు హరిశంకర్ నాయుడు,రాజు సాగర్,జనార్దన్ నాయుడు,బస్వరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భాధిత కుటుంబాన్ని పరా మా ర్శించిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు)నవంబర్ 3.** యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు. తండ్రి మేడబోయిన కొమురయ్య. ఈరోజు అనారోగ్యంతో మరణించారు వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన ఆలేరు మాజీ %మీూా% ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్. వారితోపాటు యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య. %ూాజూా% చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి. తాజా మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య. మైలారిగూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి. పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నవంబర్ 5న ఛలో ఖమ్మం తరలిరండి....

- గిరిజన సమ్మేళనం ను జయప్రదం చేయండి .....
- గిరిజన, ఉద్యోగ సంఘాల నేతలు పిలుపు



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**నవంబర్ ఐదు న ఖమ్మం లో జరుగు సమ్మేళనం కు వేలాదిగా తరలి రావాలని గిరిజన సంఘాలు ఉద్యోగ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ అధ్యక్షతన బంజారా భవన్ లో జరిగిన గిరిజన ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశం లో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరామ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ వీరన్న నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్, ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యా నాయక్, తెలంగాణ గోర్ బంజారా ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ లు మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాడిన గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులో ధర్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఖమ్మం లో భారీ ప్రదర్శన ర్యాలీ తోపాటు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సమ్మేళనం కు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం భవిష్యత్తులో గిరిజనులు ఐక్యంగా పోరాడి నిలబెట్టుకుందామని అభిప్రాయపడ్డారు. సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మూడు గన్యా నాయక్ గుగులోత్ కుమార్ , రాష్ట్ర కమిటీ సభ్యులు కునుసోత్ షణ్ముఖ్ నాయక్, అజ్మీర సైదులు,హలవత్ నర్సింహారావు లావిద్యా సంపు నాయక్, తెలంగాణ గిరిజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు, నెహ్రూ నాయక్, విజయ రాజు నాయక్, డుంగ్రోత్ శంకర్, ఉద్యోగ సంఘ నాయకులు, అజ్మీర రాందాస్ నాయక్,టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు బానోత్ రాములు నాయక్,మోహన్ రాథోడ్, బాలా కృష్ణ చౌహాన్, మారుతి రత్నకర్, గుగులోత్ నాగేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8 న యాదగిరి గుట్ట కు సీఎం రాక



**యాదాద్రి భువనగిరి జిల్లా సికే న్యూస్ ,యాదగిరిగుట్ట (మధు ) నవంబర్ 3.** ఈ నెల 8న యాదగిరిగుట్ట కు సీఎం రేవంత్ రెడ్డి. రాను న్నారు. రేవంత్ రెడ్డి
తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి.
8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట కి రానుండటం తో హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## బీసీ గర్జన కు తరలిన నాయకులు

**వేములపల్లి సికె న్యూస్ నవంబర్03:** ఆదివారం మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో జరిగిన బీసీ గర్జన సభకు మోల్కపట్నం గ్రామం నుండి బీసీ నాయకుడు పేరెల్లి నగేష్ ఆధ్వర్యంలో400 మంది బయలుదేరడం జరిగింది.ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ మేమెంత మాకెంత అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల కై ఎన్నో ఏళ్లుగా బీసీ సంఘ నాయకులు కొట్లాడుతున్నారని ఈ బీసీ గర్జనతోనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి చట్టబద్ధంగా మాకు వచ్చే రిజర్వేషన్లు మా కల్పించాలని కోరారు గర్జనకు తరలిన వారిలో బిసి నాయకులు బారి పాండు,పందుల పెద్ద సైదులు,కొలిపాక సత్యం,బొమ్మగాని కనకయ్య,వడ్డగాని సూరయ్య,కొమ్మనబోయిన ఆంజనేయులు,బొమ్మగాని




మంగమ్మ,కొమ్మనబోయిన మంగమ్మ ఆంజనేయులు,మామిడి అర్జున్,తండు అంజయ్య,అయితే గాని నాగయ్య,గుడుగుంట్ల సైదులు,బొమ్మగాని గోపి మరియు గ్రామ బీసీ నాయకులు ప్రజలు తరలి వెళ్లారు

## బీసీ గర్జన కు తరలిన నాయకులు




**వేములపల్లి సికె న్యూస్ నవంబర్03:** ఆదివారం మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో జరిగిన బీసీ గర్జన సభకు మోల్కపట్నం గ్రామం నుండి బీసీ నాయకుడు పేరెల్లి నగేష్ ఆధ్వర్యంలో400 మంది బయలుదేరడం జరిగింది.ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ మేమెంత మాకెంత అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల కై ఎన్నో ఏళ్లుగా బీసీ సంఘ నాయకులు కొట్లాడుతున్నారని ఈ బీసీ గర్జనతోనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి చట్టబద్ధంగా మాకు వచ్చే రిజర్వేషన్లు మా కల్పించాలని కోరారు గర్జనకు తరలిన వారిలో బిసి నాయకులు బారి పాండు,పందుల పెద్ద సైదులు,కొలిపాక సత్యం,బొమ్మగాని కనకయ్య,వడ్డగాని సూరయ్య,కొమ్మనబోయిన ఆంజనేయులు,బొమ్మగాని మంగమ్మ,కొమ్మనబోయిన మంగమ్మ ఆంజనేయులు,మామిడి అర్జున్,తండు అంజయ్య,అయితే గాని నాగయ్య,గుడుగుంట్ల సైదులు,బొమ్మగాని గోపి మరియు గ్రామ బీసీ నాయకులు ప్రజలు తరలి వెళ్లారు

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

-బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) నవంబర్ 3:**చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన ముప్పిడి మారేశం కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైన 36,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి గ్రామ కాంగ్రెస్ నాయకుల తో కలిసి బాధితునికి ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా భక్తుల శ్రీహరి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని ప్రతి ఒక్కరు ఈ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రాచకొండ భార్గవ్, బ్లాక్



కాంగ్రెస్ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి లింగయ్య, ఎంగలి భీమ్ రెడ్డి, వల్లబోతు నరేష్ జంగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలను డిఈ కి అందజేసిన విద్యుత్ వినియోగదారులు

- మా దృష్టికి వచ్చిన పలు సమస్యలను త్వరతిగతిన పూర్తి చేస్తాం
- డి ఈ వెంకట కృష్ణయ్య

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 03:** హుజూర్నగర్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో వినియోగదారుల సదస్సును డి వెంకట కృష్ణయ్య కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. దీనిలో భాగంగా కొంతమంది వినియోగదారులు ఇంటి ముందు ఉన్న లైన్ మార్చి కొత్త లైన్ లో ఏర్పాటు చేయాలని బిల్లింగ్ ఇష్యు 4.ఐరన్ పోల్ తిప్పుపట్టిన ఐరన్ పోల్స్ ను మార్చాలని అదేవిధంగా ఎర్త్ పైపులు తుప్పు పట్టాయని వాటిని కూడా నూతనంగా ఏర్పాటు చేయాలని పలు సమస్యలను వినియోగ దారులు డిఈ కి విన్నవించడం జరిగింది. ఆ యొక్క సమస్యలను క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించడం జరుగుతుందని ఎన్ వెంకట కిష్టయ్య తెలియజెసారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఏ డి బి.సక్రు నాయక్, కోదాడ ఏడిఇ వెంకన్న మరియు కోదాడ ఈఆర్ఓ హుజూర్నగర్ ఈఆర్వో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం



**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** నగరంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన యరకల రామయ్య ద్వితీయ కుమారుని వివాహానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయండి

● పంది వెంకట్ రాంరెడ్డి, చైర్మన్, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం




**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 3:**తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ఉద్యమ కారుల ఐక్యత కోసం ఈ నెల 5 వ తేదీ మంగళ వారం నాడు ఉదయం 11 గంటలకు షాద్ నగర్ "రెడ్డి సేవా భవన్ కమ్యూనిటీ హాలు" నందు ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, ఈ సమ్మేళనాన్ని ఉద్యమ కారులు విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం చైర్మన్ పంది వెంకట్ రాంరెడ్డి కోరారు.. షాద్ నగర్ డివిజన్ లో ఉన్న ఆరు మండలాల ఉద్యమ కారులు పార్టీలకతీతంగా హాజరు కావాలని, ఎలాంటి భేషజాలకు పోకుండా అందరం ఆత్మీయంగా కలుసుకొని మన భగోగులు, మంచి ,చెడులు మాట్లాడుకొని భవిషత్ కార్యాచరణ రూపొందించుకోవాలని , కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల కొరకు కాకసి పనిచేయటం కోసం అందరం ఐక్యంగా ఉండాలని కోరారు...
ముందుగా సన్నాహక సమావేశం అక్టోబర్ 29 న జరిగింది..ఆ సమావేశంలో నవంబర్ 5 న ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు.. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం డివిజన్ అడహక్ కమిటీ నీ కోడా ఎన్నుకున్న విషయం తెలిసిందే..

## టి బి జి కె యస్ విజ్ఞప్తి మేర అంబేడ్కర్ విగ్రహానికి గ్రిల్స్ ఏర్పాటు

● ఏరియా జి యం దుర్గం. రామ చందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 3,**
ఏరియా సింగరేణి యాజమాన్యం ప్రత్యేక నిధులు వెచ్చించి పీవీ కాలనీ ఏరియా పార్క్ ఎదురుగా ప్రతిష్టించిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం చుట్టూ అల్యూమినియం గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల మణుగూరు టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి హర్షం వ్యక్తం చేశారు. జూలై 08 న అంబేద్కర్ విగ్రహం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు విగ్రహ నాణ్యత ప్రమాణాలు దెబ్బతినకుండా పిల్లర్ల తో కూడిన గోపురాన్ని నిర్మించాలని మణుగూరు టి బి జి కె యస్ అధ్వర్యంలో మణుగూరు యాజమాన్యం వారికి వినతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై యాజమాన్యం సానుకూలంగా స్పందించి ప్రత్యేక నిధుల కేటాయింపు చేసి గ్రిల్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశం అని తెలిపారు. ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్య సాధన కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తూనే కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయడం దానికి తోడు ప్రాజెక్ట్ విస్తరణ పనుల కోసం ప్రత్యేక దృష్టి సారించడం కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఏరియా ప్రగతి కోసం జి యం దుర్గం రామ చందర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ఆయన అందిస్తున్న సేవలు కార్మిక వర్గం ఎప్పటికీ మరువరని ఈ సందర్భంగా తెలిపారు. ఏరియా యస్.సి, యస్ టి ఉద్యోగులు ఏంతో ఖర్చు కోర్చి 2016 సంవత్సరంలో అంబేద్కర్ విగ్రహం కొనుగోలు చేసి ప్రతిష్టించారని విగ్రహ నాణ్యత ప్రమాణాలు దెబ్బతినకుండా పిల్లర్లు తో కూడిన గోపుర నిర్మాణ ఏర్పాటు పై యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి కి తోడ్పాటు అందించి గ్రిల్స్ ఏర్పాటు నిర్మాణం కు సహాయ సహకారాలు అందించిన ఏరియా అధికార యంత్రాంగానికి యస్ సి, యస్ టి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి సభ్యులకు కార్మిక సంఘాల నాయకులకు మణుగూరు టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు

## ఆపదలో ఉన్న గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ గ్రామ కాంగ్రెస్ నాయకులం అండగా ఉంటాం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి
- ఆపదలో ఉన్న గ్రామ ప్రజలకు ఆర్థిక సాయం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)నవంబర్ 3:**చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడుపు దాసు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఆ కుటుంబానికి 6000 రూపాయలు మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కడుపు వెంకటేష్ వాటర్ మెన్ కు 6000 రూపాయలు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కడుపు రాములు తండ్రి బుచ్చయ్య కు 6000 రూపాయలు ఇచ్చి ఆపదలో ఉన్న గ్రామ ప్రజలకు అండగా నిలిచిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా మా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటామని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే మా పార్టీ దేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు,ఊదరి వెంకటేష్ మహజన్, గుండెబోయిన నరసింహ, గుండెబోయిన ఐలయ్య, మునుకుంట్ల మల్లేష్, గోపనబోయిన మహేష్ యాదవ్, దోమ్మటి దయాకర్ రెడ్డి, ఎర్ర శంకర్, నారగోని శంకరయ్య, బద్రి బాలరాజు , సుక్క శ్రీను, కడుపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు భాస్కర్ సౌజన్యంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం. పల్లెర్ల యాదయ్య కుటుంబానికి అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు మూడు.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బంది పల్లెర్ల యాదయ్య అనారోగ్యం కారణం చేత మరణించినారు ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని కొండూరు భాస్కర్ పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని కి భరోసా కల్పించినారు ఈ కార్యక్రమంలో పల్లెర్ల రాజు కాసుల వెంకన్న సుధాకర్ కొండూరు సాయి పల్లెర్ల పెంటయ్య నాగరాజు మచ్చగిరి స్వామి పడిగే లింగస్వామి సహదేవు పల్లెర్ల కృష్ణ పాల్గొన్నారు.

## మట్టపల్లి ఐలమ్మ రజక అన్నదాన సత్రం నూతన కమిటీ ఎన్నిక-అధ్యక్షులుగా పిల్లుట్ల కృష్ణయ్య



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 03**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకర్గంలోని మటంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో రజక కులస్తుల అన్నదాన సత్రం భవన నిర్మాణ నూతన కమిటీని ఆదివారం రజకసత్రంలో సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మట్టపల్లి రజక అన్నదాన సత్రం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా సట్టు నాగేశ్వరావు, గౌరవ సలహాదారులు చిలకరాజు దశరథ, పొనుగోటి కోటయ్య, రేపాకుల గంగాశంకర్, అధ్యక్షులుగా
పిల్లుట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య ట్రెజరరీ ఆడిట్ కమిటి దుగ్గి గురువర్మ, దాచేపల్లి నరసింహస్వామీ, నిమ్మల నిర్మల, అలవాల ఉపేందర్ ఉపాధ్యక్షులు చిక్కల్ల లింగయ్య, పొనుగోటి రంగా, కేథారపు వేంకటేశ్వర్లు, పెద్దారపు శంకర్, చిలకరాజు అజయ్ కుమార్, చిత్తలూరి సునీత, సట్టు ఎల్లయ్య, సహాయ కార్యదర్శులుగా ఉద్దగిరి శ్రీను, నిమ్మల శ్రీనివాస్, చిలకరాజు శ్రీను, పిల్లుట్ల కనకయ్య, ఉల్లెందుల రమణ, ఇందిరాల కలమ్మ, జూపల్లి శ్రీనివాస్ ప్రచార కమిటీ
ఇందిరాల నాగరాజు, పాలెల్లి అంజయ్య, భూమా శ్రీను, ఇందిరాల రామక్రిష్ణ, చూడూరు అంజమ్మ, ఎల్లుట్ల అంజయ్య కమ్మంపాటి శ్రీను, కొమర్రాజు నాగయ్య ప్రెస్ కమిటి దుగ్గి ఉషశ్రీ, కొమర్రాజు అంజి, సట్టు వేంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రాంతం నుండి రజక సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

# రగ్ జోళ్ యాత్రను జయప్రదం చేయండి.

- సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 03:**ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాఘడ్ సేవాలాల్ గుడి యందు సేవాలాల్ ధర్మ జాగరణ సేన సద్భావన సమావేశం సేవాలాల్ సేన జిల్లా కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ గారు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టీఎస్ టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 26వ తారీకు నుండి జరిగే రగ్ జోళ్ యాత్రకు తండా నుండి భారీ ఎత్తున తండా ప్రజలు టేకులపల్లి మండలంలో ఉన్న సేవాఘడ్ సంత్ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ నుండి ప్రారంభం అవుతున్నది కాబట్టి చుట్టుపక్క తండాల నుండి గిరిజన లంబాడి బిడ్డలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు, ఈ యాత్రలో అనేక సమస్యలపై ఆయా జిల్లాలలో ఉన్న మేధావి వర్గాలతో చర్చ జరపడం జరుగుతుందని అన్నారు, ఈ రగ్ జోళ్ యాత్ర తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఈ యాత్ర 9 జిల్లాలలో మొదటి విడతగా జరుగుతుంది, కాబట్టి ఈ తొమ్మిది జిల్లాల తండాలలో ఉన్న లంబాడి జాతి బిడ్డలు ఈ యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరారు అనంతరం సేవాలాల్ సేన జిల్లా నాయకులను అనుబంధ కమిటీ నాయకులను మండల కమిటీ నాయకులను పదవులు ఇవ్వడం జరిగింది వాటితో పాటు నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కోశాధికారిగా జరపలా లాలూ నాయక్, సేవాలాల్ సేన టేకులపల్లి మండల అధ్యక్షులుగా బానోత్ కిషన్ నాయక్, యువసేన అధ్యక్షులు జబ్బర్ సింగ్, ప్రచార కార్యదర్శిగా భూక్యా నవీన్ నాయక్, టేకులపల్లి మండలం లో ఉన్న సేవాఘడ్ గుడి పూజారిగా సేవల్ గణేష్ పూజారి ను నియమించడం జరిగింది , సేవాలాల్ ధర్మజాగరణ సేన జిల్లా అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షుడు గా సేవల్, ఉపాధ్యక్షులుగా తేజావత్ వీరన్న, ప్రధాన కార్యదర్శిగా వినోద్ నాయక్, కార్యదర్శిగా సుజాత బాయ్, ప్రచార కార్యదర్శిగా సేవల్ గణేష్ గూనోత్ రావ్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, బిజెపి జిల్లా నాయకులు పుణ్య నాయక్ , ధర్మజాగరణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జరుపల రామచంద్రనాయక్, ధర్మ జాగరణ సేన ప్రధాన కార్యదర్శి జరపల మంగీలాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయక్, లక్ష్మీదేవి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, సేవాలాల్ సైనికులు, ధర్మజాగరణ సేన సైనికులు, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 03:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు సూర్యనారాయణ రావు వాణి, కే శివరామకృష్ణ కళ్యాణి, బివి ప్రసాద్ అరుణ వారలు పాల్గొన్నారు.

## విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలను ఘనంగా నిర్వహించండి

- పి డి ఎస్ యూ జిల్లా ప్రధన కార్యదర్శి జె గణేష్




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 03,**నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలను ప్రతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గం ముద్రించిన గోడపత్రికలను ఆదివారం ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడారు. శాస్త్ర విద్య సాధనకై, సమసమాజ స్థాపన కొరకు, నూతన ప్రజాస్వామిక విప్లవంలో తమ వంతు భాగస్వామ్యం అవుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కై పోరాటాల నిర్వహిస్తున్నా క్రమంలో మతోన్మాదుల చేతిలో, రౌడిల, గుండల దాడిలో, రాజ్యహింసలో ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారు. విద్యార్థి ఉద్యమంకై తమ నిండు ప్రాణాలను త్యాగం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేశారు. నేడు విద్యారంగంలో కనీస మౌలిక మార్పులు జరిగాయి అంటే అది విద్యార్థి అమరుల త్యాగ ఫలితమే. అవకాశవాద, సంస్కరణ వాద విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులను ఐక్యం చేస్తూ కొనసాగుతున్న విప్లవ విద్యార్థి సంఘం అమరుల త్యాగాలను కీర్తిస్తూ రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు జిల్లాలోని ప్రతి విద్యాలయాల్లో విద్యార్థుల సంస్మరణ సభలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సాయి, పవన్, నవీన్, సతోస్, గణేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.



- పత్తి క్వింటాకు 8000 రూపాయలు ఇవ్వాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 03,**
సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్
టేకులపల్లి మండలం లో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని, క్వింటాలుకు 8వేల రూపాయలు గిట్టుబాటు ధర ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం నాడు అందుగులగూడెం గ్రామం లో సిపిఎం మండల కమిటీ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ మండలం లో పత్తి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు,తేమ శాతం పేరుతో దర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు, పది వేల ఎకరాల భూముల్లో పత్తిపంట పండిస్తున్నారని సీసీఐ, సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు, మండలంలో జాతీయ రహదారి లో భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, బహిరంగ మార్కెట్లో ఉన్న విదంగా భూముల ధరలు పదిలక్షల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, పూనెం స్వామి, కుంజ రమేష్, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, దనసర వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో నిత్య అన్నదానం

**యాదగిరిగుట్ట నవంబర్ 3 సీకే న్యూస్ (మధు)**యాదాద్రి లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అన్నదానం మాస్కులు ధరించి భక్తులకు అన్నదాన కార్యక్రమం లో చాలా బాగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని.

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. వ్యవసాయ మార్కెట్ మరియు ఐకెపి పిఎసిఎస్ సెంటర్స్ నందు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందుల పాలు కావడం జరుగుచున్నది మార్కెట్ ప్రారంభోత్సవాలు చేసి రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నది వెంటనే కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని వలిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేయడం జరిగినది వలిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కుల గణన సర్వేలో లంబాడిల మాతృభాష గోర్ బోలి అని చేర్చాలి

- సేవాలాల్ సేన జాతీయ కార్యనిర్వాహణ అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ నాయక్, టీఎస్.టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 03,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే ద్వారా ఆర్థిక,రాజకీయ,విద్య,ఉద్యోగ స్థితిగతులను తెలుసుకోవడం వలన నిమ్న వర్గాలకు చాలా ఉపయోగకరమని, నిమ్న వర్గాల సమగ్ర సమాచారం తీసుకొని వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలని మొదటినుండి సేవాలాల్ సేన డిమాండ్ చేస్తూ వస్తుందని సేవాలాల్ సేన జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షులు,టీఎస్. టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ , సేవాలాల్ సేన వ్యవస్థాపకులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ తెలిపారు. లంబాడిల మాతృ భాష గోర్ బోలిగా చేర్చాలని కోరారుఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరవత్ సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పెంచి పోషించిన ఐసీస్ కాటు వేస్తే...

"ప్రపంచాన్ని వణికిస్తున్న సమస్య ఉగ్రవాదం. టెర్రరిజంపై రాజీలేని పోరాటం చేస్తున్నాం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పని చేసే దేశాలకు సాయం చేస్తాం" నిత్యం అమెరికా చెప్పే కబుర్లు ఇవి. కానీ, అగ్రరాజ్యం పైకి చెప్పేది ఒకటి. లోపల చేసేది మరొకటి. చారిత్రక వాస్తవాలను పరిశీలిస్తే ఈ రోజు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉగ్రకల్లోలానికి అసలు ముద్దాయి అమెరికా అని చెప్పక తప్పదు. ఉగ్రవాదానికి పెంచి పోషించేది ఆ దేశమే. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేది ఆదేశమే. అమెరికా తన స్వార్థం కోసం ఆడిన వికృత క్రీడలో నుంచి పుట్టిన విష వృక్షమే ఐసిస్. ఇరాక్ లో 1999లో జమాత్ అల్ తాహిద్ వల్ జిహాద్ పేరుతో ఓ ఉగ్రసంస్థ పుట్టింది. ఆ సంస్థ అల్ ఖైదాతో దోస్తీ కట్టింది. 2003లో ఇరాక్ మీద మీద అమెరికా దాడులు చేస్తున్న నేపథ్యంలో ఈ సంస్థ ఎదురు దాడులకు దిగింది. 2006లో ఇతర సున్నీ తీవ్రవాద సంస్థలతో కలిసి ముజాహిదీన్ షురా కౌన్సిల్ గా రూపాంతరం చెందింది. కొద్దికాలం తర్వాత ఇస్లామిక్ స్టేట్ ఇన్ ఇరాన్ గా పేరు మార్చుకుంది. అబుబకర్ అల్ బాగ్దాదీ చీఫ్ గా వ్యవహరించారు. ఆయన నేతృత్వంలోని ఈ సంస్థ ఎన్నో కిరాతకాలకు పాల్పడింది. అదే సమయంలో సిరియాలో అంతర్యుద్ధం మొదలయ్యింది. ఈ సంస్థ అక్కడికి మకాం మార్చింది. సున్నీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై పట్టు పెంచుకుంది. 2013 ఏప్రిల్ లో సిరియాలోని అల్ ఖైదా అనుబంధ సంస్థ జభాట్ అల్ సుస్రా ఫ్రంట్ ను తనలో కలుపుకుంది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియాగా మారింది. 2014లో అల్ ఖైదాకు దూరం అయ్యింది. ఆ తర్వాత రక్తపుటేరులు పారించింది. ప్రస్తుతం ఇరాక్ , సిరియాలోని ఆయిల్ బావులను తమ చేతుల్లో పెట్టుకుని రోజు రోజుకు తన పరిధిని పెంచుకుంటున్నది. 2003లో అమెరికా ఇరాక్ మీద యుద్ధానికి దిగింది. ఆ దేశంలో అణు ఆయుధాలు ఉన్నాయనే కారణంతో వైమానిక దాడులకు పాల్పడి సద్దాం హుస్సేన్ పాలనను కూల్చివేసింది. ఆ తర్వాత ఇరాక్ లో అధికార శూన్యత ఏర్పడింది. యుద్ధం తర్వాత ఇరాక్ ను పునర్నిర్మించడంలో అమెరికా విఫలం అయ్యింది. ఆ సమయంలో ఉగ్రవాద గ్రూపులు పెరిగేందుకు మద్దతు ఇచ్చింది. అమెరికా షియా ఆధిపత్య ప్రభుత్వాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నించింది. ఈ నిర్ణయం సున్నీల ఆగ్రహానికి కారణం అయ్యింది. అప్పుడే సిరియాలో అంతర్యుద్ధం మొదలయ్యింది. సిరియా అధినేత అసద్ వ్యతిరేక తిరుగుబాటుదారులకు అమెరికా మద్దతు ఇచ్చింది. ఆ సమయంలో ఐసీస్ అమెరికా మద్దతుతో అసద్ కు యాంటీగా పని చేసింది. సిరియాలో బలంగా విస్తరించింది. తాను మద్దతు ఇచ్చిన ఐసీస్ ఏకు మేకై కూర్చుంటుందని అమెరికా తెలిసేందుకు ఎంతో సమయం పట్టలేదు. కొద్ది నెలల్లోనే అదే ఉగ్రసంస్థ అమెరికాకు ఎదురు తిరిగింది. సిరియాలోని చమురు బావులను అమెరికా ఆధీనంలోకి తీసుకోకుండా ఐసీస్ తన కంట్రోల్ లోకి తీసుకుంది. అమెరికా ఐసీస్ మీద దాడులకు దిగింది. ఉగ్రసంస్థను ఎదుర్కొనేందుకు స్థానిక దళాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఆర్థికసాయం చేసింది. అయినప్పటికీ అమెరికా ఐసీస్ని కంట్రోల్ చేయలేకపోయింది. స్వప్రయోజనాల కోసం దేశాల అధినేతలే ఉగ్రవాదానికి కొమ్ము కాస్తే అది ఏనాటికైనా మానవజాతి మనుగడకే పెను సవాలుగా మారుతుందన్న విషయం ఐసీస్ తిరుగుబాటుతో రుజువైంది. పాముకు పాలు పోసి పెంచిందీ.. పడగ విప్పి బుసలు కొడుతున్న పాముపై పోరాడుతున్నది అమెరికానే. నెత్తుటి క్రీడ ఆడిన అల్ ఖైదా, ఐసీస్ మూలాలు పరిశీలిస్తే అవి తేలేది అమెరికాలోనే. లాడెన్ మృతితో అల్‌ఖైదా ఉగ్రవాదం మటుమాయమైందని ప్రపంచమంతా భావించింది. కానీ, అల్ బాగ్దాదీ నేతృత్వంలో ఐసీస్, అల్‌ఖైదా కన్నా తీవ్రంగా, అంతకు మించి క్రూరంగా విజృంభించింది. అల్ బాగ్దాదీని బలం పెరిగేలా చేసింది లాడెన్ అయినప్పటికీ, లాడెన్‌ను సృష్టించింది అమెరికానే. ఈ మొత్తం కల్లోలానికి అసలు కారణం అమెరికానే. ఎవడు తీసుకున్న గోతిలో వాడే పడతాడు. ఇది చరిత్ర చెప్పిన నిజం. అమెరికా విషయంలో రుజువైంది. స్వార్థం కోసం ఆడుతున్నవికృత క్రీడలోంచి పుట్టుకొచ్చిన మొక్కే విష వృక్షమై అగ్రరాజ్యాన్నే కబలించే ప్రయత్నం చేసింది. నిజానికి ఉగ్రవాదంపై పోరు విషయంలో అమెరికాను మించిన టెర్రరిస్టు ప్రపంచంలో మరెవరూ లేరు. ఎన్నో ప్రభుత్వాల్ని కూల్చింది. ఎంతోమంది నాయకుల్ని చంపింది. ఎన్నో కుట్రలు చేసింది. ఇప్పటికీ చేస్తూనే ఉంది.

# వర్షాలు పడుతున్నాయి.. జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

## 200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య

## 650 మిలియన్ల మంది ఊబకాయులే!

## హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు

## ఊబకాయులను వెంటాడే మధుమేహం!




ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయులను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

## ఆశు రెడ్డి తన స్టైల్‌లో గ్రీన్ లెహంగా ను చంపేసింది



# జిమ్ లో వర్ష హార్డ్ వర్క్.. స్టన్నింగ్ లుక్




సౌత్ లో మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ లలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటి వర్ష బొల్లమ్మ. సతురన్ అనే తమిళ్ మూవీతో వర్ష బొల్లమ్మ హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత కళ్యాణం అనే చిత్రంతో మలయాళీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 2020లో చూసి చూడంగానే సినిమాతో వర్ష తెలుగులోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. మూడు భాషలలో కూడా వర్ష బొల్లమ్మకి యాక్టర్ గా మంచి ఇమేజ్ ఉంది. ఆమె చేసిన ప్రతి సినిమాలో కూడా మంచి పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రలలోనే వర్ష కనిపించింది. ఆమె తన నటనతోనే ప్రేక్షకుల ప్రశంసలు సొంతం చేసుకొని అవకాశాలు దక్కించుకుంటుంది. వర్ష బొల్లమ్మ చివరిగా ఊరు పేరు భైరవకోన సినిమాలో శర్వానంద్ కి జోడీగా నటించింది. ఈ సినిమా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. ప్రస్తుతం అయితే వర్ష చేతులో పెద్దగా సినిమాలు లేవు. %కూశ్రీంశీ =ముుస% – హీరోయిన్‌ని వదిలేసి పారిపోయిన ప్రియుడు అయిన కూడా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ముఖ్యంగా ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా వర్ష తన అప్డేట్స్ ని షేర్ చేసుకుంటూ ఉంటుంది. దీంతో ఇన్ స్టాగ్రామ్ లో వర్షకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆమె ఇన్ స్టాగ్రామ్ లో గ్లామర్ పిక్స్ కంటే డిఫరెంట్ స్టైల్ లో తనని తాను రిప్రజెంట్ చేసుకుంటూ ఫోటోలని పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో ఈ అమ్మడు జిమ్ లో వర్క్ అవుట్స్ చేసిన తర్వాత అద్దం ముందు నిలబడి సెల్ఫీ తీసుకుంది. ఈ పిక్స్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫోటోలో వర్ష చాలా స్లిమ్ గా కనిపిస్తోంది. పేస్ లో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్ పెట్టి సెల్ఫీకి ఫోజులిచ్చింది. ఈ పిక్ పై ఇన్ స్టాగ్రామ్ లో చాలా ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి. ఇలాంటి ఫన్నీ ఫోటోలని వర్ష రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి వినోదాన్ని అందిస్తూ ఉంటుంది.



## జ్ఞానేశ్వరి కాండ్రేగుల గోళ్లు సింపుల్‌గా కనిపిస్తున్నాయి

# మరోసారి డోస్ పెంచిన 'రాజా సాబ్' భామ



చూపు తిప్పుకోకుండా చేసే అందం, ఆకట్టుకునే అభినయంతో సినిమా రంగంలో తనదైన మార్కును చూపిస్తూ దూసుకుపోతోన్న లేడీ మాళవిక మోహనన్. ఫేమస్ సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ కుమార్తెగా సినీ ప్రపంచానికి పరిచయం అయిన ఈ అమ్మడు.. 2013లోనే హీరోయిన్‌గా ప్రయాణాన్ని మొదలు పెట్టింది. కానీ, ఆ తర్వాత అంత వేగంగా సినిమాలు చేయడంలో మాళవిక విఫలం అయింది. మలయాళ ఇండస్ట్రీ నుంచి హీరోయిన్‌గా వచ్చిన మాళవిక మోహనన్.. ఆ తర్వాత దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే, సుదీర్ఘమైన ప్రయాణంలో కొన్నింటిలో మాత్రమే మెరిసింది. ఇక, ఇప్పుడు మాళవిక మోహనన్.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న 'ది రాజా సాబ్'లో హీరోయిన్‌గా చేస్తోంది. అలాగే, కార్తీ సరసన 'సర్దార్ 2' సినిమాను కూడా చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. గతంలో కంటే ఇప్పుడు ఎంతో వేగంగా సినిమాలు చేస్తోన్న మాళవిక మోహనన్.. వీలైనంత ఎక్కువ సమయాన్ని సోషల్ మీడియాలోనే గడుపుతోంది. ఆ విషయం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ రూట్లోనే అమ్మడు తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన ఎన్నో విషయాలు, విశేషాలను తన అభిమానులతో పంచుకుంటోంది. తద్వారా తన ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది.సౌత్ ఇండియన్ హీరోయిన్, అందాల భామ మాళవిక మోహనన్ సోషల్ మీడియా వేదికగా ఊహించని గ్లామర్ ను హైలెట్ చేస్తోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఈ స్టార్ డాటర్ మరింత ఎక్కువగా గ్లామర్ డోస్ పెంచేసింది. ఇందులో భాగంగానే తాజాగా మాళవిక మోహనన్ డిజైనర్ ట్రేడీషనల్ డ్రెస్‌లో దిగిన కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది.మాళవిక మోహనన్ తాజాగా షేర్ చేసిన ఫొటోల్లో ఆమె అందాలు ఓ రేంజ్‌లో హైలైట్ అవుతున్నాయి. ఇంకేముంది.. ఈ పిక్స్‌కు నెటిజన్ల నుంచి అదిరిపోయే రీతిలో స్పందన లభిస్తోంది. ఫలితంగా 'ది రాజా సాబ్' హీరోయిన్ షేర్ చేసిన ఈ ఫొటోలు క్షణాల్లోనే ఫుల్ వైరల్ అయిపోయాయి. ఇక, ఈ పిక్స్‌కు చాలా మంది కుర్రాళ్లు తమదైన రీతిలో కామెంట్లను చేస్తూ హైలైట్ చేస్తున్నారు.